క్లుప్తంగా

ప్యూరిఫైడ్ వాటర్‌ప్లాంట్ ప్రారంభం



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి

సూర్యాపేట రూరల్ : యర్కారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల దాహార్తి తీర్చేందుకు జిల్లా కాంగ్రెస్ నాయకుడు వడ్డే ఎల్లయ్య జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులు వడ్డే ఎల్లమ్మ నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, నాయకులు పోతు భాస్కర్ పాల్గొన్నారు.

లక్ష్మీ చెన్నకేశవ స్వామి మాస కల్యాణం

సూర్యాపేట రూరల్ : పిల్లలమర్రి శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో గురువారం ఏకాదశిని పురస్కరించుకొని స్వామివారి మాస కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు నూతన వస్త్రాలను ధరింపజేసి, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. అనంతరం స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు రఘువరన్ ఆచార్యులు, కమిటీ అధ్యక్షులు గూకంటి రాజాబాబు రెడ్డి, భక్తులు గవ్వ జానకి రెడ్డి, గవ్వ మాధవరెడ్డి, ముదుంబై సారిక, విజయలక్ష్మి, జక్కలి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం 4గంటల నుంచి 6గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రమేష్ గురువారం తెలిపారు. సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనులు చేస్తున్నందున సబ్ స్టేషన్ పరిధిలోని అనాజిపురం, దోసపహాడ్, నాగులపహాడ్, నారాయణగూడెం, అన్నారంబ్రిడ్జి, నాగులపాటి అన్నారం, పొట్లపహాడ్, అనంతారం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక



సైదులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పీఆర్‌టీయూ టీఎస్ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉల్లెందుల సైదులు, ప్రధాన కార్యదర్శిగా జలగం పురుషోత్తం ఎన్నికయ్యారు. అలాగే అసోసియేట్ అధ్యక్షుడిగా సురభి శేఖర్, ఉపాధ్యక్షురాలిగా నక్క శైలజ, కార్యదర్శిగా వి.సురేష్, మహిళా కార్యదర్శిగా గుంటి మంజులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు డి.యల్లయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డి.మహేష్, సీహెచ్. ధర్మయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జ్యోతుల చంద్రశేఖర్, చింతరెడ్డి రామలింగారెడ్డి, తంగెళ్ల జితేందర్‌రెడ్డి, చంద్రారెడ్డి, వైవీ.రావు, చొక్కారావు, శివశంకర్, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

కస్తూరిబా పాఠశాలను పరిశీలించిన అధికారులు



జలమయమైన కస్తూరిబా పాఠశాల ఆవరణను పరిశీలిస్తున్న అధికారులు

అర్వపల్లి : వర్షానికి అర్వపల్లి శివారులోని కస్తూరిబా పాఠశాల ఆవరణ జలమయం కావడంతో గురువారం తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంఈఓ బి. బాలునాయక్ సందర్శించారు. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. కేజీబీవీ ఆవరణలో వర్షపు నీరు నిలువకుండా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో గిర్దావర్ పాటి వెంకట్‌రెడ్డి, ఎస్ఓ నాగరాణి పాల్గొన్నారు.

నిండుగా బిక్కేరు వాగు

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలో బిక్కేరు వాగు నిండుగా ప్రవహిస్తోంది. మండలంలో నాలుగైదు రోజులుగా వర్షాలు లేనప్పటికీ ఈ వాగు నిండుగా పారడంతో మండల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ బిక్కేరు వాగు మండలంలో పాతర్లపహాడ్ వద్ద ప్రారంభమై మక్తాకొత్తగూడెం వరకు పారుతోంది. కాగా గత నాలుగు రోజుల క్రితం అర్వపల్లి, నూతనకల్ మండలాల్లోని గ్రామాల్లో కురిసిన భారీ వర్షానికి వరద వచ్చి బిక్కేరు వాగుకు చేరుతోంది. దీంతో మండలంలో రెండురోజులుగా వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.



ఏపూరు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు



సూర్యాపేటలోని పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



సూర్యాపేటలోని పబ్లిక్ క్లబ్‌లో జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న క్లబ్ సభ్యులు

సూర్యాపేట : సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో గురువారం సాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

సూర్యాపేటటౌన్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీలు మట్టయ్య, శ్రీనివాసరావు, రవి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ వీరరాఘవులు, ఆర్ఐ నారాయణరాజు, ఆర్ఐ నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. గోవర్ధన్ రెడ్డి గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి, జూనియర్ సివిల్ జడ్జి కె.సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.ప్రశాంతి పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, తెలంగాణ చౌరస్తాలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ జాతీయజెండా ఆవిష్కరించారు.

తుంగతుర్తి : తుంగతుర్తి మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి ఫర్హీన్‌కౌసర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.



సూర్యాపేటలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థినుల ప్రదర్శన



పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో వేషధారణలో నృత్యం చేస్తున్న విద్యార్థిని



పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకలను తిలకిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు



తిరుమలగిరిలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



చివ్వెంల : జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి



సూర్యాపేట రూరల్ : జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న సీఐ సురేందర్‌రెడ్డి



భానుపురి : సీపీఐ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



భానుపురి : సీపీఎం కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి



తుంగతుర్తిలోని జూనియర్ సివిల్‌కోర్టులో జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న జడ్జి ఫర్హీన్‌కౌసర్



ఆత్మకూర్ (ఎస్) : తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్



సూర్యాపేటలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, వేణారెడ్డి



సూర్యాపేట జిల్లా గ్రంథాలయంలో జెండా ఎగురవేస్తున్న లైబ్రేరియన్ శ్యామ్‌సుందర్‌రెడ్డి



అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి



పెన్‌పహాడ్ : తహసీల్దార్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ లాలు



తిరుమలగిరిలో జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



నాగారంలో జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ బ్రహ్మయ్య



మద్దిరాలలో జెండాను ఆవిష్కరిస్తున్న సీఐ శ్రీనివాస్ నాయక్



తుంగతుర్తి : తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ కంఠమయ్య



నూతనకల్ : ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న మండల ప్రత్యేక అధికారి డి.బాలు



మద్దిరాల తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్



సూర్యాపేటలోని గాంధీ పార్కులో జాతీయ జెండాను ఎగురవేస్తున్న నాయకులు



నాగారంలోని పోలీస్‌స్టేషన్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న సీఐ రఘువీర్‌రెడ్డి



చివ్వెంలలోని మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ



అర్వపల్లిలోని రెవెన్యూ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు



నూతనకల్ : తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్రవణ్



పెన్‌పహాడ్ : ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న మండల ప్రత్యేక అధికారి రాములు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే మందుల సామేల్



తిరుమలగిరిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. గురువారం సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిన సందర్భంగా స్థానిక తెలంగాణ చౌరస్తాలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద శాతం అమలు చేస్తుందన్నారు. అనంతరం తెలంగాణ చౌరస్తాలోని అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు, మండల పార్టీ అధ్యక్షులు వై.నరేష్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్‌రెడ్డి, మూల అశోక్‌రెడ్డి, పాలకుర్తి రాజయ్య, పేరాల వీరేష్, పాలెపు చంద్రశేఖర్, సుంకరి జనార్దన్, శోభారాణి, జమ్మిలాల్, రాపాక సోమేష్, రవీందర్‌రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, సోమనర్సయ్య పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నాగారం : అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఐలయ్య తెలిపారు. గురువారం నాగారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. పేరబోయినగూడెం సమీపంలోని బిక్కేరువాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు ఆ గ్రామ శివారులో పట్టుకొని సీజ్‌చేశారు. సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్రాములు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

సూర్యాపేట రూరల్ : సూర్యాపేట మండల పరిధిలోని కాసరబాద్, తాళ్లఖమ్మంపహాడ్, బాలెంల గ్రామాల్లో ఊర ముత్యాలమ్మ బోనాల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో బోనం వండుకొని గ్రామ దేవతలకు సమర్పించారు. మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, ముదిరెడ్డి రమణారెడ్డి, వెంకట్ రెడ్డి, సైదులు, వేణు, వీరాచారి, రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం, అర్వపల్లి, కుంచమర్తి, రామన్నగూడెంతోపాటు మండల వ్యాప్తంగా గురువారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో కుంచమర్తి మాజీ సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రతోపాటు ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల కేంద్రంతోపాటు ధర్మాపురం, అన్నారం తదితర గ్రామాల్లో బోనాల పండుగను గ్రామస్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. బోనాలతో ముత్యాలమ్మ తల్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

నూతనకల్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో గురువారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మకు నైవేద్యం సమర్పించారు.



అర్వపల్లి : రామన్నగూడెంలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు



సూర్యాపేట రూరల్ : బోనాలతో మహిళలు



అర్వపల్లి : కుంచమర్తిలో బోనాల ఊరేగింపు



పెన్‌పహాడ్ : ధర్మాపురంలో..